# 202 (New Syllabus)

**II**

**Total No. of Questions - 16**
**Total No. of Printed Pages - 4**

**Regd. No.**

## Part - II
## TELUGU, Paper – II
### (Second Language)

**Time : 3 Hours]** **[Max. Marks : 100**

---

గమనిక : ప్రశ్న పత్రము ప్రకారము సమాధానాలను వరుస క్రమంలో రాయాలి.

**I.** ఈ క్రింది పద్యాలలో ఒక దానికి ప్రతిపదార్థ, తాత్పర్యాలను రాయండి. **1 × 8 = 8**

(1) విమలయశోనిధీ ! పురుషవృత్త యెఱుంగుచు నుండుఁ జూవె వే
దములును బంచభూతములు ధర్ముఁవు సంధ్యలు నంతరాత్మయున్
యముఁడును జంద్రసూర్యులు సహంబును రాత్రియు నన్మహా పదా
ర్థములివి యుండఁగా నరుఁడు దక్కొన నేర్చునె తన్ను ముచ్చిలన్

(2) రాముని డాఁగురించి, నిను రావణుఁ డెత్తుక వచ్చువేళ, నీ
హేమ విభూషణావళుల నేర్పడ ఋశ్య మహాద్రి వైచినన్
మే మవి తీసి దాఁచితిమి, మీవతి యచ్చటి కేఁగుదేరఁగాఁ
దామరసాప్త నందనుఁడు తా నవి సూపినఁ జూచి మెచ్చుచున్

**II.** క్రింది ప్రశ్నలలో ఒక దానికి 20 పంక్తులలో సమాధానం రాయండి. **1 × 6 = 6**

(1) 'శాంతి కాంక్ష' పాఠ్యభాగం సారాంశాన్ని వివరించండి.

(2) రాజు కన్యకను చెరపట్టడానికి ఎలా ప్రయత్నించాడు ?

**III.** క్రింది ప్రశ్నలలో ఒక దానికి 20 పంక్తులలో సమాధానం రాయండి. **1 × 6 = 6**

(1) పూర్వ కాలంలోని వేడుకలు, వినోదాల గురించి రాయండి.

(2) రావూరి భరద్వాజ బాల్యాన్ని గురించి తెల్పండి.

**IV.** క్రింది ప్రశ్నలలో రెండింటికి 15 పంక్తులలో సమాధానం రాయండి. **2 × 5 = 10**

(1) 'గవేషణ' నాటిక సారాంశాన్ని తెల్పండి.

(2) 'తెరచిన కళ్ళు' నాటికలో డాక్టరు పాత్ర స్వభావాన్ని తెలియచేయండి.

(3) 'ఆశ ఖరీదు అణా' నాటిక సారాంశాన్ని రాయండి.

(4) 'గవేషణ' నాటికలో మరణించిన వ్యక్తి ఆవేదనను తెల్పండి.

**V.** ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. **$2 \times 3 = 6$**

(1) ఇట్టుల సత్య భాషణం బుచితంబే

(2) వసుధాస్థలి వర్ధిలు బ్రహ్మకల్పముల్

(3) పదం పద్యం పట్టి నిలిచెను కీర్తులపకీర్తుల్

(4) మానవత్వమే మంటగలిసెనా !

**VI.** క్రింది ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. **$2 \times 3 = 6$**

(1) సత్య వాక్యం వేటికంటే గొప్పది ?

(2) శ్రీరాముని రూపాన్ని హనుమ ఏ విధంగా వర్ణించాడు ?

(3) కలేకూరి ప్రసాద్ గురించి రాయండి.

(4) అద్దేపల్లి దర్శించిన కొత్త మానవుడు ఎలా ఉన్నాడు ?

**VII.** క్రింది ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. **$2 \times 3 = 6$**

(1) అర్థ వివరిణామంలో 'సంకోచము' ను గురించి రాయండి.

(2) వేములవాడ భీమకవి గురించి తెల్పండి.

(3) అహింస గురించి వేమన అభిప్రాయం ఏమిటి ?

(4) చిలకమర్తి తెలిపిన ఆనాటి పన్నులను పేర్కొనండి.

**VIII.** క్రింది ప్రశ్నలన్నింటికి ఒక్కొక్క వాక్యంలో సమాధానం రాయండి. **$6 \times 1 = 6$**

(1) నన్నయ ఎవరి ఆస్థాన కవి ?

(2) నాయకురాలుగా ప్రసిద్ధి పొందింది ఎవరు ?

(3) మొల్ల తన రామాయణాన్ని ఎవరికి అంకితమిచ్చింది ?

(4) గురజాడ రచించిన ప్రసిద్ధ నాటకం పేరేమిటి ?

(5) కర్మ భూమిలో పూసిన ఓ పువ్వా ......... పాట రచయిత ఎవరు ?

(6) అమ్మతనం ముందు ఏది ఓడిపోతుంది ?

**IX.** క్రింది ప్రశ్నలన్నింటికీ ఒక్కొక్క వాక్యంలో సమాధానాలు రాయండి. **$6 \times 1 = 6$**

(1) ప్రపంచానికి చదరంగం ఆటను ప్రసాదించిన దేశం ఏది ?

(2) భారవి రచించిన గ్రంథం పేరేమిటి ?

(3) చాటువులను వెలుగులోకి తెచ్చిన వారెవరు ?

(4) వేమన పద్యాలలోని ఛందస్సు ఏది ?

(5) పాకుడు రాళ్ళు నవలకు వచ్చిన అత్యున్నత పురస్కారమేది ?

(6) 'మా కొద్దీ తెల్ల దొరతనం' గీతం ఎవరు రాశారు ?

**X.** క్రింది ప్రశ్నలన్నింటికి ఒక్కొక్క వాక్యంలో సమాధానాలు రాయండి. **5 × 1 = 5**

(1) సర్వనామం అంటే ఏమిటి ?

(2) దేవదత్తుడు వంట చేశాడు – దీనిలో క్రియ ఏది ?

(3) తెలుగులో భాషా భాగాలు ఎన్ని రకాలు ?

(4) అవ్యయం అంటే ఏమిటి ?

(5) గులాబి అందమైన పువ్వు – దీనిలో విశేషణమేది ?

**XI.** క్రింది ప్రశ్నలన్నింటికి ఒక్కొక్క వాక్యంలో సమాధానాలు రాయండి. **5 × 1 = 5**

(1) వాక్యాలు స్థూలంగా ఎన్ని రకాలు ?

(2) అరుణ్ ఇంటికి వెళ్ళి వంట చేశాడు – ఇది ఏ రకమైన వాక్యం ?

(3) సామాన్య వాక్యానికి ఉదాహరణ ఇవ్వండి.

(4) యోగ్యత అంటే ఏమిటి ?

(5) కొన్ని అప్రధాన వాక్యాలు ఒక ప్రధాన వాక్యంతో కలిసి ఏర్పడే వాక్యమేది ?

**XII.** క్రింది వానిలో ఒక దానికి లక్షణాలు తెలిపి, ఉదాహరణతో సమన్వయించండి. **1 × 6 = 6**

(1) మత్తేభం

(2) ద్విపద

(3) శార్దూలం

**XIII.** క్రింది ప్రశ్నలన్నింటికి ఒక్కొక్క వాక్యంలో సమాధానాలు రాయండి. **1 × 6 = 6**

(1) ఛందస్సు అంటే ఏమిటి ?

(2) 'చంపకమాల' లోని గణాలు ఏవి ?

(3) కంద పద్యంలో బేసి స్థానంలో ఏ గణం ఉండకూడదు ?

(4) సీస పద్యానికి అనుబంధంగా ఏ పద్యం రాస్తారు ?

(5) ప్రాస అంటే ఏమిటి ?

(6) ఉత్పలమాల పద్యంలో ఎన్నో అక్షరానికి యతి స్థానం ఉంటుంది ?

**XIV.** క్రింది వానిలో ఒక దానికి లక్షణాలు తెలిపి, ఉదాహరణతో సమన్వయించండి. **1 × 6 = 6**

(1) వృత్త్యానుప్రాస

(2) రూపకం

(3) లాటానుప్రాస

**XV.** క్రింది ప్రశ్నలన్నింటికి ఒక్కొక్క వాక్యంలో సమాధానం రాయండి. **6 × 1 = 6**

(1) ఉపమేయం అంటే ఏమిటి ?

(2) అలంకారాలు ఎన్ని రకాలు ? అవి ఏవి ?

(3) ఊహ ప్రధానంగా ఉండే అలంకారమేది ?

(4) ఆలయ గోపురాలు ఆకాశాన్ని తాకుతున్నాయి – దీనిలోని అలంకారమేది ?

(5) సామాన్యాన్ని విశేషంచేత, విశేషాన్ని సామాన్యం చేత సమర్థించే అలంకారమేది ?

(6) వలె, పోలె, అట్లు, లాగ – ఈ పదాలను ఏమంటారు ?

**XVI.** క్రింది గద్యాన్ని 1/3 వంతుకు సంక్షిప్తీకరించండి. **1 × 6 = 6**

భారత జాతికి జీవగఱ్ఱలైన రామాయణ, మహాభారతాలలో ఆంధ్రుల ప్రసక్తి ఉంది. మెగస్తనీసు, మార్కోపోలో, పేయస్ వంటి అనేక మంది విదేశీ యాత్రికులు తెలుగువారి గొప్పదనాన్ని ప్రశంసించారు. ఆంధ్రదేశాన్ని పాలించిన తొలి తెలుగు రాజులు శాతవాహనులు. వీరి తరువాత ఇక్ష్వాకులు, చాళుక్యులు, కాకతీయులు, రెడ్డిరాజులు, విజయనగర రాజులు, కుతుబ్‌షాహీలు, నిజాం పాలకులు వరుసగా తెలుగుదేశాన్ని పాలించారు. రుద్రమదేవి, శ్రీ కృష్ణదేవరాయలు వంటి గొప్ప పాలకులు, నన్నయ, తిక్కన, ఎఱ్ఱన, శ్రీనాథుడు, పోతన, పెద్దన, వేమన లాంటి కవులు ఆంధ్రదేశానికి కీర్తి ప్రతిష్ఠలు తెచ్చిపెట్టారు. అన్నమయ్య, త్యాగయ్య, రామదాసు వంటి మహనీయ సంగీతజ్ఞులు తెలుగువారి సొత్తు. గోదావరి, కృష్ణా వంటి గొప్ప జీవ నదులతో, సారవంతమైన భూములతో పునీతమైన తెలుగు నేలలో జన్మించడం మన అదృష్టం.